# ప్రత్యేక పడక! — ఎ. సువర్ణ

తెల్లటి కోట్లు వేసుకుని రాజహంసల్లా డాక్టర్లు రౌండ్స్ వేస్తున్నారు ఠీవిగా. మందుల సీసాలు, ఇంజక్షన్ సిరంజీలు, థర్మామీటర్లు ప్లేట్లలో పెట్టుకుని వాళ్లని అనుసరిస్తున్నారు తెల్లటి డ్రస్సులలో నర్సులు మామూలు హంసల్లా.

డాక్టర్లు రోగులకు ఇవ్వవలసిన మందులు, ఇంజెక్షన్లు వాళ్ల వాళ్ల మంచాలకి వేళ్లాడేసిన చార్టులలో వ్రాసుకుంటూ నర్సులకు చెప్పవలసినవి చెప్తూ రౌండ్స్ పూర్తి చేసుకుని తమ తమ ఓ.పీ.లలోకి వెడుతున్నారు.

"అయ్యా తమరు స్వతంత్ర పోరాట వీరులుగా ...!" ఎస్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆసుపత్రి వరండాలలో బెడ్‌లు లేక చాపల మీద పడుకున్న ఒక్కొక్క రోగికీ మందులిచ్చుకుంటూ వస్తున్న కాంపౌండరు కామేశ్వరరావు ఆ పేషెంటు దగ్గరకు రాగానే అడుగుతున్నాడు.

"అవునయ్యా నేను స్వతంత్రం కోసరం పోరాడాను ..." అంటున్నాడు రామమూర్తి కాంపౌండరు ఇచ్చిన మందు నోట్లో పోసుకుంటూ.

"ఆ సంగతి ముందే ఎందుకు చెప్పలేదండీ..

"చెప్తే ఏం చేసేవారు బాబూ...?"

"ఏం చెయ్యమని అడగండి ... తమరు ఇట్లా ఈ చాప మీద,పడుకోవడం ఏమిటి ... స్పెషల్ వార్డ్‌లో ప్రత్యేకంగా పడక ఇచ్చే వాళ్లము. మంచి మంచి మందులు ఇస్తాము. పెద్ద పెద్ద డాక్టర్లు మాటమాటకి వచ్చి చూస్తుంటారు..."

"నిజంగానా నాయనా? నాకు తప్పకుండా ప్రత్యేక పడక ఇస్తారా ఈ ఆసుపత్రిలో..."

"నిజంగానండీ ... మీ మీద ఒట్టు... మీరు స్వతంత్ర సమర వీరులై వుండి మీకీ విషయం తెలీదా...? అయితే మీరసలు నిజంగా స్వతంత్ర పోరాట వీరులేనా...?" అంటూ సందేహంగా ఆ ముసలాయనను చూస్తున్నాడు కామేశ్వరరావు.

"అయ్యో ఎంత మాట అన్నావయ్యా? పోరాడకుండా పోరాడామని చెప్పకునే సమర్థత మాకెక్కడుంది బాబూ...? నలభై రెండులో తెనాలి రైల్వేస్టేషను తగలపెట్టేరు. ఎన్నోసార్లు రైలు పట్టాలు పీకేశారు. భోగరాజు పట్టాభి సీతారామయ్యగారికి కుడిభుజంలా పనిచేశారు. వందేమాతరం నినాదాలతో ఎన్నోసార్లు లాఠీ దెబ్బలు తిన్నారు ... ఈయన స్వతంత్ర సమరయోధులనే ప్రభుత్వం నెల నెల అయిదు వందల రూపాయలు పింఛను ఇస్తోంది ..." భర్త చేసిన స్వతంత్ర సమరాన్ని వర్ణించి చెబుతోంది ఆయన భార్య కాత్యాయిని.

ఆమె చెప్పిన మాటలకు పులకరించి పోతున్నాడు కామేశ్వరరావు.

"నిస్సందేహంగా మీరు స్వతంత్ర సమర వీరులే. పై అధికారితో మాట్లాడి తమరికి ప్రత్యేక బెడ్ ఇప్పిస్తే నాకేమిస్తారు...?"

ముసలి దంపతులకి అతనట్లా అడగడం ఆశ్చర్యమనిపిస్తోంది ... ఇవ్వడానికైనా తమ దగ్గరేముంది...?

"నాయినా మేము పరమ బీదవాళ్లము. ఇద్దరు ఆడపిల్లల పెళ్లికి చేసిన అప్పు నుంచే ఇంకా బయటపడలేదు. దారి ఖర్చులకి బొటాబొటీగా తెచ్చుకున్నాము ... నీకేం ఇచ్చుకోగలమయ్యా...?

నువ్వే నీ నోటితో ప్రత్యేక వార్డు ఇప్పిస్తానన్నావు ... ఆ ఏర్పాటేదో చేసి పెట్టు నాయనా ... భగవంతుడు నిన్ను చల్లగా చూస్తాడు ..." అంటూ తమ చేత కాని తనాన్ని వెళ్లబోసుకుంటూంటే కాంఫౌండరుకి కోపం వస్తోంది.

వీళ్ల దగ్గర నుంచి కంట్లో కలికానికి కూడా డబ్బులు రాలవు ... అనుకుంటున్న కామేశ్వరరావు వాళ్లకి తను ఉపకారం చేస్తున్నట్లు చూపించుకోవాలని "... మీరు పెన్షన్ తీసుకుంటున్న రసీదులు, స్వతంత్ర సమరంలో పాల్గొన్నందుకు ఆధారమైన కాగితాలు వున్నయ్యా ...?" అంటూ అడుగుతున్నాడు.

"ఆ! వున్నయ్యి బాబూ! ఏదైనా అవసరం వస్తుందనే అన్నీ కొంగున ముడేసుకొచ్చాను ..." వృద్ధురాలు పమిటకొంగు ముడి విప్పి నలిగి ముడిక పట్టిన కాగితాలు తీసి అతని చేతిలో పెట్టింది.

తీసుకురాలేదని చెబుతుందనుకుంటున్న కామేశ్వరరావు నిర్లక్ష్యంగా వాటిని తీసుకుని మడతలు విప్పి చదువుతున్నాడు.

"ఊ! అన్నీ సరిగ్గానే వున్నయ్యి. వీటిని తీసికెళ్లి ఆ కనపడుతున్న నాలుగంతస్తుల భవంతిలోని మూడోఅంతస్తులోని నాలుగో గదిలో సి.ఎమ్.ఓ. వున్నారు. ఆయనకివ్వండి. వెంటనే మీకు స్పెషల్ వార్డు ఇస్తారు ... ఆయన ఏమైనా అడిగితే నా పేరు చెప్పి నేను పంపించానని చెప్పండి ..." కాగితాలన్నింటిని తిరిగి ఆ వృద్ధురాలి చేతిలో పెడుతూ, ఇంకా తాను అక్కడుండడం పాపం అన్నట్లుగా మొహం వికారంగా పెట్టుకుని పెద్ద పెద్ద అంగలేసుకుంటూ అక్కడ నుంచి వెళ్లిపోతున్నాడు కామేశ్వరరావు.

రామమూర్తి ఇచ్చిన కాగితాలు విప్పి చదివి వాటిని నిర్లక్ష్యంగా టేబులు మీద పడేస్తున్నాడు ముఖ్య వైద్యాధికారి.

"రామమూర్తిగారూ! మీరు దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొని జైలుకెళ్ళి వచ్చిన వారే!నేను కాదనడం లేదు. కాని, ఈ ఆస్పత్రి రూల్సు ప్రకారం మీ దగ్గరున్న పెన్షన్ రసీదులు, జైలు అధికారులు ఇచ్చిన కాగితాలు మాత్రం చాలవు మీకు స్పెషల్ బెడ్ ఇచ్చేందుకు, ప్రత్యేక వైద్యం చేసేందుకు..."

"అయ్యా అయితే నాకు ప్రత్యేక పడక దొరకదంటారా?"

"దొరకదని అనడం లేదు ... మీ దగ్గరున్న కాగితాలతో మాత్రం మీకు స్పెషల్ వార్డు ఇవ్వలేనంటున్నాను..."

"అయితే నేనింకా ఏం కాగితాలు పట్టుకురావాలంటున్నారు..."

"మీరు నిజంగా దేశం కోసం పోరాడారని మీరు నివసించే ప్రాంతం తాసీల్దారు దగ్గర నుంచి ధృవీకరణ పత్రం తెస్తే మాత్రం మీకు తప్పకుండా ప్రత్యేక ట్రీట్‌మెంట్ దొరుకుతుంది..." అంటూ ఆఫీసరు చెప్పేసరికి రామమూర్తికి నిస్పృహ ఆవహిస్తోంది.

అయినా ఆయనలో ఆశపోవడం లేదు.

నీరసంగా తువాలు ఈ భుజం మీది నుంచి ఆ భుజం మీదికి మార్చుకుంటున్నాడు రామమూర్తి. టేబులు మీది కాగితాలు తీసుకుని కిందికి వస్తున్నారు.

"కాత్యాయీ నీ దగ్గర డబ్బు ఎంత వుంది...?"

"పాతికో, పరకో ... ఎందుకడుగుతున్నారు...?"

"తాలూకా ఆఫీసు వరకు వెళ్లివద్దామనే..."

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్



భర్తకి ప్రత్యేక వైద్యం మీద ఆశ తనెందుకు పోగొట్టాలని సరేనని ఒప్పుకుంది కాత్యాయిని.

దంపతులు తాసీల్దారు ఆఫీసుకెళ్లేసరికి అక్కడ క్యూ కొల్లేటి చాంతాడంత వుంది.

"ఈ బారులో నిల్చుంటే మనం లోపలి కెప్పటికి వెళ్లకలుగుతాము?! ఎప్పటికి ఆ తాసీల్దారుని చూస్తాము ... ఎప్పటికి మనం ఆ ధృవీకరణ పత్రం తీసుకుంటాము ..."అనుకుంటూ నీరసంగా కాత్యాయిని చెట్టుకింద కూలపడుతోంది.

"దీనికంతా భయపడి చేతులు ముడుచుకూర్చుంటే అవుతుందా పిచ్చిదానా? నేను ఆంగ్లేయుల నుంచి మన దేశాన్ని విడిపించేందుకు ఓపికగా పోరాడిన వాడినే ... నువ్వు ఇక్కడే కూర్చో! నే వెళ్లి చూసి వస్తాను..." అంటూ క్యూని దాటుకుంటూ ముందుకెడుతున్నాడు రామమూర్తి.

"ఏందయ్యో ... పెద్ద మనిషీ!అంత మంది వరసగా నిల్చుంటే వరసగా రాకుండా ఇప్పు డొచ్చి ఇప్పుడే లోపలికెడతావంటా వేంటి? ఎళ్లు ... ఎళ్లు ... వరసలో నిల్చో" ప్యూన్ గర్జనకి రామమూర్తి ముందు కాస్త బెదిరినా, మెల్లిగా ధైర్యం తెచ్చుకుంటూ ..."చూడు బాబు నేను మన దేశ స్వాతంత్ర్యం కోసరం పోరాడినవీరుడిని. ప్రస్తుతం ముసలాడిని. మలేరియాతో బాధపడుతున్నాను. తాసీల్దారు గారి దగ్గరనుంచి సర్టిఫికెట్టు తీసికెడితే నాకు ప్రత్యేక వైద్య సదుపాయం దొరుకుతుంది ఆసుపత్రిలో. వృద్ధుడిని రోగిని-అంత పెద్ద వరసలో నిల్చోలేను బాబూ! నీకు పుణ్యం వుంటుంది నన్ను లోపలికి వెళ్లనీ నాయినా ..."

"నీ దగ్గర పది రూపాయలుంటే ఇచ్చి లోపలి కెళ్లు..."

"బాబ్బాబు ... దారి ఖర్చులకే అప్పు చేసుకు వచ్చాను ... నీకు పది రూపాయలు ఇచ్చుకోలేను బాబూ...!"

"అయితే వెళ్లి లైనులో రా ..." ప్యూను అధికార దర్పంతో కసురుతూంటే చేసేది లేక రామమూర్తి వెళ్లి క్యూలో నిల్చున్నాడు. బాధగా మూలుగుతూ...

కొండచిలువలా మెల్లిగా కదులుతోంది క్యూ. రామమూర్తి వంతు వచ్చేసరికి రెండు గంటలు పట్టింది.

గుమాస్తా రామమూర్తి చెప్పిందంతా వింటున్నాడు. ఆయన ఇచ్చిన పేపర్లు తాసీల్దారు చాంబరులోకి తీసికెళ్లి చూపించి సంతకం చేయించుకు వచ్చాడు.

సోడాబుడ్డి కళ్లద్దాల లోంచి రామమూర్తిని చూస్తూ ..."అయ్యా తమ రికార్డులన్నీ సరిగ్గానే వున్నాయి. తాసీల్దారు గారు రుజు పత్రం ఇమ్మంటూ అనుమతి ఇచ్చారు.

"కానీ రుజు పత్రానికి కావాల్సిన 'డి' ఫారమ్‌లు నిన్ననే అన్నీ అయిపోయినయ్. రెండు మూడు రోజులలో వస్తాయి. రాగనే మొట్టమొదటి ఫారమ్ మీ కోసమే నింపుతాను..." అంటూ గుమస్తా అంటూంటే రామమూర్తి కళ్లలో నీళ్లు వచ్చేస్తున్నాయి.

"నాయినా నా బాధ అర్థం చేసుకో! వారం నుంచి రోజూ సాయంత్రాలు చలితో జ్వరం వస్తోంది. ఆసుపత్రిలో పడకలు ఖాళీ లేవంటూ వరండాలో చాపవేసి పడుకోపెట్టారు. ఇప్పుడీ సర్టిఫికెట్టు తీసికెడితే ప్రత్యేక పడక ఇస్తామన్నారు ... పెద్ద వాడిని, స్వతంత్రం కోసం పోరాడిన వాడిని. స్వతంత్రం కోసం పోరాడిన వాళ్లకి ప్రత్యేక వైద్య సదుపాయం చేస్తారన్న విషయం ఇవ్వాళే తెలిసింది నాయినా ... అందుకే వెంటనే పరిగెత్తుకొచ్చాను చేతిలో వెన్న వుంచుకుని నెయ్యికి వెతుక్కోవడం ఎందుకని...

"నాయిన .... నాయిన, ఈ కాస్త సహాయం చేసి పుణ్యం కట్టుకో ... పొద్దుననగా వరసలో నిలబడితే ఇప్పటికి నా వంతు వచ్చింది......" అంటూ ఎంతో జాలిగా ఆ స్వతంత్ర సమర యోధుడు బతిమలాడుతుంటే, కుర్ర గుమాస్తాకి

కాస్తంత అయినా జాలి కలగకపోగా చ(రున కోపం వచ్చేసింది.

''అంతా వేల్లీళ్ళ కాళ్ల మీద పోసుకు వచ్చే వాళ్లే ... అందరికీ అర్జెంటే తొందరే. కాలేజీలలో వేరే పిల్లలకు, ఉద్యోగాలలో వేరే వాళ్లకి, జాతి కులం సర్టిఫికెట్టులు అర్జెంటుగా విఖ్యాన్నవళంగా ఇచ్చే య్యాలి మేము ... ఇదిగో మధ్య మధ్యలో మీలాంటి వారి వీరత్వానికి వీర సర్టిఫికెట్టు ..? కోపంగా కేకలు పెడుతున్నాడు గుమస్తా.

''ఎందుకయ్యా అల్లా కేకలు పెడుతున్నావు? ఎవరిని కోప్పడుతున్నావు ... మన దేశ (ప్రజని అల్లా కోప్పడకూడదని ...'' పైళ్ల కట్టలను మోసుకొస్తూ అంటున్నాడు అటెండరు ఎల్లప్ప.

''చూడు ఎల్లప్పా ఈయన మన దేశానికి స్వతం(త్రం వచ్చేందుకు కొట్లాడినాడట. (ప్రభుత్వ ఆసుప(త్రిలో వైద్యానికి సర్టిఫికెట్టు కావాలంట అర్జెంటుగా ... అందుకు కావాల్సిన 'డి' ఫారమ్స్ అయిపోయినయ్యి రేపు వస్తయ్ రావయ్యా అంటే వినడే...''

అటెండరు ఎల్లప్ప రామమూర్తి నఖశిఖ పర్యంతం పరీక్షగా చూస్తున్నాడు.

''ఈ ముసలోడికి (ప్రత్యేక పడక, (ప్రత్యేక వైద్యం కావాల్సి వచ్చినయ్యా ... ఊరు పొమ్మంటుంటే కాడు రమ్మంటోంది ... చావుకి సిద్ధంగా వున్న ఈయన ఎక్కడ పడుకుంటే ఏం ... (ప్రత్యేక పడక కోసం ఈ తిప్పలెందుకు ఈ ముసలాయనకి...!''

''స్వతం(త్రం కోసం (ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా పోరాడామంటూ చెప్పకునే వీళ్లకు నెల నెల పెన్షన్ డబ్బులు, రైల్లో పాసులు, బస్సులలో పాసులు! అవన్నీ చాలవని ఈ (ప్రత్యేక వైద్యాన్ని ఎందుకు పోగొట్టుకోవాలని జలగల్లా మన్ని అంటుకుంటున్నారు...''

వాళ్ల ఆ ఎగతాళీ మాటలు మంటలు పుట్టిస్తున్నాయ్ రామమూర్తి మనస్సులో.

''నాయనలారా! నా త్యాగాలు, పోరాటాలు పదవిగా మార్చుకుని నేను డబ్బుగా మార్చుకుంటే మీరిద్దరు ఇవ్వాళ ఇంత చులకనగా మాట్లాడరు. నాకు ఇట్లా సర్టిఫికెట్ కోసం మీ దగ్గరకు రావాల్సిన అవసరము వుండేది కాదు. స్పెషల్ వార్డు నేను అడగక ముందే నా కాళ్ల ముందుకొచ్చేది!

''కాని నేను నా పోరాటానికి వెల కట్టకుండా అల్ప సంతోషంతో పెన్షన్ డబ్బులతో తృప్తి పడుతున్నానుగా! అందుకే మీరిట్లా మాట్లాడ కలుగుతున్నారు ...'' ఏదో నిర్ధారణకి వచ్చిన వాడిలా, ''... కాత్యాయీ బయలుదేరు పోదాము...'' అంటూ భార్యతో నడుస్తున్నాడు రామమూర్తి.

''కాత్యాయీ ఇప్పుడు నాలో క్రొత్త ఉత్సాహం పుట్టుకొస్తోంది. నేను పిరికివాడిని కాను... వీరుడ్ని.

''వీరత్వం మీద చిన్న చిన్న సహాయాలు తీసుకోవడం వీరత్వానికే కళంకం! వీరునికి అవమానం! (ప్రతీది వీరంతో జయించాలే కాని, దయాధర్మ భిక్ష మీద ఆధారపడడం వీరత్వాన్ని అవమాన పరిచిన వాడినే అవుతాను.

''అందరినీ ఎట్లా చూస్తున్నారో నన్నూ అట్లాగే చూడనీ ... నాకే (ప్రత్యేక పడకా వద్దు...''

భర్త మాటలు కాత్యాయినికి మహదానందాన్ని కలుగచేస్తున్నాయి.

●●●●

పటిష్ఠమైన కట్టడాలకు సువర్ణ సురక్షితమైన పునాది

పటిష్ఠమైనది
త్వరగా గట్టిపడేది
చెక్కుచెదరని నాణ్యత
(ప్రత్యేకమైన రంగు
అన్నిచోట్లా లభ్యం

సువర్ణ సిమెంట్
అత్యున్నతమైన సిమెంట్

[illegible], 6-3-682, పంజగుట్ట, హైదరాబాద్ - 500 482. ఫోన్ : 210405, 210326, 210149. (బ్రాంచీలు : విజయవాడ : ఫోన్ : 470235, 470259. విశాఖపట్నం : ఫోన్ : 65251. మద్రాసు : నం. 19, శరవణన్ స్ట్రీట్, టి.నగర్, మద్రాసు - 600 017 ఫోన్ : 440451. బెంగళూరు : 295, బాణాశంకరి, ఫస్ట్ స్టేజి, 80 ఫీట్ రోడ్, కార్పోరేషన్ బ్యాంక్ వెనుక, బెంగళూరు - 560 050, ఫోన్ : 629634. భువనేశ్వర్ : ప్లాట్ నెం. 474, 475, రసూల్‌గఢ్, భువనేశ్వర్ - 751 010. ఫోన్ : 68561/68562 పి.పి. బెర్హాంపూర్ : గోదాము నెం. 16, జమాల్ మిల్స్, గూడ్స్ షెడ్ రోడ్, బెర్హాంపూర్, ఫోన్ : 3783 పి.పి.

Sobhagya